# కొలిక్కివచ్చిన అజాంజాహి మిల్లు కార్మిక భవనస్థలం

**ఆంధ్రప్రభ బ్యూరో, ఉమ్మడివరంగల్**

వరంగల్ అజంజాహి మిల్లు కార్మికుల భవన స్థలంపై మొదలైనరగడ ఓ కొలిక్కివచ్చినట్లు తెలిస్తోంది.ఆజంజాహి మిల్లు స్థలాలను గత ప్రభుత్వాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వేలంపాటల ద్వారా అమ్మకానికి పెట్టారు.

మిల్లులో పనిచేసిన కార్మికులకు గజం స్థలం ఇవ్వకుండా మొత్తం ప్రభుత్వమే కుడా ఆధ్వర్యంలో ప్లాట్లుగా చేసి విక్రయించారు. అలా మిల్లు స్థలం మొత్తంకూడా వేలం పాటలో అమ్ముడు పోయింది. అయితే వరంగల్ వెంకట్రామ జంక్షన్-కాశిబుగ్గ మధ్యలో సెంట్రల్ వేర్‌హౌజ్ ఆనుకొని అజంజాహి మిల్లు కార్మికుల సంఘాలకు సంబంధించిన భవనం ఒకటే ఉన్నది. అజంజాహి మిల్లు మూతపడినప్పటి నుంచి కార్మిక సంఘాలు ఆ భవన స్థలంలో తరుచూసమావేశాలు నిర్వహిస్తూతమకురావాల్సినటువంటి గత బకాయిలు వాటన్నింటిమీద అజంజాహి మిల్లుకార్మిక భవనం నుంచి పోరాటం చేశారు. తాజాగా వరం గల్‌కు చెందిన బడా వ్యాపారవేత్తలు, కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందని ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ ఆరోపణలను నిజంచేసి ఆ వ్యాపా రి పురాతంగా ఉన్నటువంటి కార్మిక భవనాన్ని కూల్చివేశారు. కూల్చివేసేవరకు కూడా ఏ రాజకీ య పార్టీ,ఏ రాజకీయ నాయకులు, అసలు వరం గల్‌లో ఉన్నప్రజలకు ఎవరికి కూడా అజంజాహి కార్మిక భవనం కూల్చివేసేవరకు కూడా తెలియదు.

**కార్మిక భవనం**

**కూల్చివేతతో తెరపైకి వచ్చిన బీజేపీ**

అజంజాహి కార్మికుల భవనాన్ని బడా వ్యాపార వేత్త తీసుకొని ఆస్థలంలో ఉన్న పురాతమైన కార్మిక భవనాన్ని నేలమట్టం చేశారు. కార్మిక భవనం నేలమట్టంకావడంతోనే అటుఅజంజాహి మిల్లు కార్మిక సంఘాలు, ఇటు భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కార్మికుల స్థలం వారికే అప్పగించాలని బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు . రాష్ట్రఅటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ భర్త, మాజీఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు కార్మిక భవన స్థల భవాన్ని ఓ బడా వ్యాపారవేత్తకు కట్టబెట్టారని ఆరోపణలు ఉన్నాయి. కార్మికుల భవన స్థలం కార్మికులకు దక్కేవరకు ఆందోళన చేస్తామంటూ ప్రదీప్‌రావు హెచ్చరించారు. బుధవారం పెద్దఎత్తున నిరసన తెలుపడంతో పాటు విలేకరుల సమావేశంలో కార్మిక భవనానికి సంబంధించిన స్థలాన్ని ఎవరూ కబ్జా చేశారు..ఎవరికి విక్రయించారనే విషయాలపై పలు ఆరోపణలుచేశారు. బీజేపీ కార్మికుల భవనం కూల్చివేతపై నిరసనకు దిగడంతో అందరూ అప్రమత్తమయ్యారు. వివిధ కార్మికుల సంఘాల నాయకులు ఆజాంజాహి మిల్లు కార్మికుల స్థలం అక్రమించుకోవడంతమ నిరసన తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీకొండా మురళీధర్‌రావు

**40 ఏళ్ళ రాజకీయ జీవితంలో కబ్జా మర్కలులేవు**

**....మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు**

40 ఏళ్ళ తన రాజకీయజీవితంలో ఏనాడు భూదందాలు, భూ కబ్జాలు చేసినటువంటి ఆరోపణలు తనపైన ఏనాడూలేవంటూ మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు వెల్లడించారు. ఈ మేరకు గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానెప్పుడూ కూడా కార్మికుల పక్షానే ఉంటానని కార్మికుల సంక్షేమం కోసం ఆహార్నిశలు పాటుపడుతానని స్పష్టం చేశారు. అజంజాహి గ్రౌండ్ స్థలాలు కొండా మురళీ కబ్జా చేశాడని, కొందరు అబద్దపు ప్రచారాలు చేస్తున్నారంటూ కార్మికుల భవన స్థలం విషయంలో తనప్రమేయంలేదన్నారు. అజంజాహి కార్మికుల కోరిక మేరకు అదే స్థలంలో కార్మిక కమ్యూనిటి హాల్‌ను నిర్మాణంచేసేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.తన రాజకీయ జీవితంలో పేదలను ఆదుకోవడంతప్ప... కబ్జాలకు పాల్పడడం కొండా మురళీ చరిత్రలేదంటూ ఆయన పేర్కొన్నారు. అయితే ఓంనమోశివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైదరాబాద్‌లో తనను కలిసిన మాట వాస్తవమేనని మురళీ పేర్కొన్నారు. ఓం నమోశివాయను దగ్గర తీయడంలో తనకు స్వార్ధం ఉందంటూ పేర్కొంటూ తాను ఓంనమోశివాయను దగ్గరకు తీయడం వల్ల కేసిఆర్, కేటిఆర్,కవిత దూరమవుతారని కొండా మురళీ అభిప్రాయపడ్డారు.

**వెంటనే కార్మిక భవనంఏర్పాటుచేయాలి...**
**ఎర్రబెల్లి ప్రదీప్‌రావు**

వరంగల్ అజంజాహి మిల్లు స్థలంలో వెంటనే కార్మికులకు కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు డిమాండ్ చేశారు. అజంజాహిమిల్లు కార్మికుల తరపున కొండమురళీ మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అజంజాహి స్థలంలో నిర్మాణం చేసే కార్మికుల భవనానికి వరంగల్‌లోనికార్మికులందరూ చర్యలు తీసుకోవాలన్నారు.

- గతంలో స్థలాన్ని ఓ బడావ్యాపారవేత్తలు దారదత్తం
- స్థలం అప్పగింతపై కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ ఆరోపణలు,ప్రత్యారోపణలు
- కార్మికులకు స్వచ్ఛంధంగా అప్పగిస్తానని ముందకొచ్చిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు
- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు కబ్జాదారుడిగా పేరులేదు

ఏదేమైనప్పటికీ....కబ్జాకు గురైన అజంజాహి కార్మికుల కార్యాలయ స్థలంలో తిరిగి యధా విధిగా కార్మిక భవనం నిర్మాణంకాబోతున్నది. పడగొట్టిన భవన స్థలంలోనే తిరిగి కార్యాల యాన్ని నిర్మించేందుకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ రావడం నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. పలు కార్మిక సంఘాలు తమకృతజ్ఞత తెలిపారు.



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్రనాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

# హోంమంత్రి అమిత్‌షాను వెంటనే భర్త రఫ్ చేయాలి

**ఖిలావరంగల్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** నిన్న రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమకారులు అయిన అంబేద్కర్ ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం నగరంలోని ఖిలావరంగల్ పడమరకోట అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ద్వారా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ఆయన్ని గేలిచేసి మాట్లాడడం బ్రాహ్మణీయ దురాహంకారానికి నిదర్శనమని వారు అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, టిఏకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మైదం సంజీవ, అంబేద్కర్ సంఘం నాయకులు మోహన్, మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యం, మైదం పాణి, బండి కుమారస్వామి, పివైఎల్ జిల్లా నాయకులు హరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్**





మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

**హసన్ పర్తి, డిసెంబర్ 19(ఆంధ్రప్రభ )**

పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ సంవీదాన్ పై చర్చ జరుగుతున్న సమయంలో భాజపా కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్ షా ప్రపంచ మేధావి నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ,సభలో హిందూత్వాన్ని పెంపోందించే దిశగా మాట్లాడటం సిగ్గు చేటని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ విమర్శించారు. అమీత్ షా కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుండి వైదోలగాలని,పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని,మనువాధి అయిన అమీత్ షా పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆద్వ ర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి మనువాధి అమీత్ షా ,భాజపా కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాం గంపైమనువాధి అయినటువంటి అమీత్ షా ప్రమా ణం చేసి, ప్రస్తుతం అంబేద్కర్ ను అవహేళన చేయ డం తగదన్నారు.ఇప్పటికైనా దేశ ప్రజలకు వెంటనే అమీత్ షా క్షమాపణ చేప్పాలని,లేన్లటైతే సామాజిక శక్తులతో దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టుతామని హెచ్చరించారు. చుంచు నరేష్, నాయకులు సందెల రవిందర్,సంపత్,మహేష్, రవిందర్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ధ్యేయం

**- వర్దన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



మాట్లాడుతున్న నరుకుడు వెంకటయ్య

**వర్దన్నపేట, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ)**

వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. గురువారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,జిల్లా నాయకులు శ్రీపాద సతీష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం ఏర్పడిన ఏడాది కాలంలో రెండు సార్లు నిర్వ హించిన అసెంబ్లీ సమావేశాల్లో వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు నియోజకవర్గ ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రజల సమస్య ల పరిష్కారం కోసం అసెంబ్లీలో గల మెత్తి చిత్తశుద్దిని చాటుకున్నారని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వర్దన్నపేట మున్సిపాలిటీలో విలీనం చేసిన తాండాలను, మున్సిపాలిటీ నుండి తొలగించి గ్రామ పంచా యతీలుగా మార్చాలని కోరడం ఆయన చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. ఇప్పటి వరకు వర్ద న్నపేటలో ఏ ఎమ్మెల్యే కూడా వర్దన్నపేట నియోజకవర్గం పట్ల పూర్తి అవగాహనతో అసెంబ్లీలో మాట్లాడలేదని, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కో సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే నాగరాజు పని చేస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు ఎమ్మెల్యే అనే పదివిని అనుభవిస్తూ కేవలం కాంట్రాక్టు పనులు, వాటి బిల్లుల మంజూరు కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేశారని, నియోజకవర్గ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు.ఎమ్మెల్యే నాగరాజుకు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బిఆర్ఎస్,బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అబద్దపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు గుప్పించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సతీష్, తూల్ల రవి, సూరారాపు నిరంజన్,కొండేటి మధుకర్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క, దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30.12.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511123 | చిలుకల సందీప్ | తండ్రి చిలుకల చిన్నపురెడ్డి | ఇంటి నెం.12-42, నిడిగొండ, రఘునాథపల్లి మండలం, వరంగల్, తెలంగాణ - 506244 | 16-04-2024 | 545530.19 |

**వేలం తేది : 30.12.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్